# కర్నూలు | నంద్యాల వార్త

29 జనవరి, 2024 | సోమవారం | పేజీలు 4


## పొట్టి శ్రీరాములు విగ్రహానికి మలినం పూసిన గుర్తుతెలియని వ్యక్తులు

- శుభ్రం చేసి పాలాభిషేకం చేసిన బిజెపి



**కర్నూలు విద్య, జనవరి 28, ప్రభాతవార్త:** కర్నూలు పార్లమెంటు పరిధిలోని ఆధోని పట్టణంలో ఎం ఎం ప్రధాన రహదారిలో గుర్తుతెలియని వ్యక్తులు పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని మలినం పూయడం విషయాన్ని తెలుసుకున్న బిజెపి, అర్యవైశ్య, అవోపా, వాసవి సంఘాల నేతలు అపరిశుభ్రమైన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని శుభ్రం చేసి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి జోహార్లు చెప్పారు. ఈసందర ్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ అర్యవైశ్యులను అవమానపరిచే విధంగా పొటి శ్రీరాములు విగ్రహాన్ని మలినం చేసిన వారిని అరెస్టుచేసి శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకో వాల్సి న బాధ్యత పోలీస్ యంత్రాంగంపై ఉందన్నారు. మలినం చేసిన వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారంరోజుల్లో చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున అందోళనలు చేస్తామని నగరూరు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ఓబిసి నాయకులు పార్థసారథి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శులు కోటీ యాదవ్, మల్లేష్ నాయుడు, కో కన్వీనర్ నాగరాజు గౌడ్, రామాంజి, లోకేశ్వరయ్య, బిందేసాయిలు పాల్గొన్నారు.

## తప్పుడు మాట్లాడితే.. ట్యాక్స్..!

- : తప్పుడు మాటలు మాట్లాడే వారిపై 'పన్ను' విధించే సిస్టం రావాలి
- : అప్పుడే అబద్దాలు చెప్పే టిడిపి నేతల్లాంటి వారికి 'తగిన శాస్తి'
- : డోన్‌లో అభివృద్ధి జరగడం లేదా... కళ్ళు బైర్లు కమ్మాయా?
- : అక్కడ బాబు తప్పుడు హామీలు... ఇక్కడ మాంత్రికుల మాయమాటలు
- : ఒకేరోజు రూ.వందలకోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- : డోన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభ పరంపర
- : పాలన చేతకాక చేతులెత్తేసి...మళ్ళీ చేస్తానంటే నమ్ముతారా...?
- : బుగ్గనతోపాటు హాజరైన జడ్పీచైర్మన్, కలెక్టర్, ఐఏఎస్ రాష్ట్ర అధికార్లు

**డోన్, జనవరి 28, ప్రభాతవార్త** నియోజకవర్గకేంద్రమైన డోన్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వాల పరంపర రోజూ కొనసాగుతూనే వుంది. మూడేళ్ళనాడు రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి చొరవతో అంకురార్పణ జరిగిన అభివృద్ధి తుదిదశకు చేరుకుని నేడు ప్రారంభోత్స వాలకు సిద్ధమైపోతున్నాయి. ఆదివారం డోన్ పట్టణంలో జరిగిన అభివృద్ధి ప్రారంభోత్స వాల జాతర డోన్ చరిత్రలోనే ఒక మరిచిపోలేని, చెరిపివేయలేని చరిత్ర అని చెప్పకతప్పదు. ఒకటికాదు.. రెండు కాదు...ఏకంగా దాదాపు వందకోట్ల రూపాయలతో చేపట్టిన పనులన్నీకూడా ప్రారంభోత్స వాలు జరుపుకున్నాయంటే అతిశయోక్తికాదు. కొత్తగా డోన్ పట్టణంలో అత్యాధునికంగా తయారైన ఆదునిక ప్రాంతీయ వైద్యశాల (ఏరియా ఆస్పత్రి) జిల్లాకే తలమానికంగా నిలవబోతుంది. నీటిగుంటలు కరవైన డోన్‌లో మోడరన్ స్మిమ్మింగ్‌పూల్ ప్రారంభించబడింది. క్లబ్‌హౌస్ అంటే ఏంటోకూడా తెలియని డోన్ ప్రజలకు సుమారు రూ. 5కోట్లతో స్పోర్ట్స్‌కు సంబందించిన స్టేడియం, క్లబ్‌హౌస్‌ను సైతం ప్రారంభంతో క్రీడాప్రేమికులకు అంకితమైంది.

2లో



# కలియుగ భస్మాసురుడు.. జగన్‌మోహన్‌రెడ్డి..!

- భస్మాసురుడికి ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలి
- 2024ఎన్నికల్లో తెదేపా-జనసేన గెలుపును ఎవ్వరు ఆపలేరు
- పత్తికొండ బహిరంగ సభలో మాజీ సిఎం



కలియుగ భస్మాసురుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఈ భస్మాసురుడికి ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలని తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆదివారం రా..కదలిరా..కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండలో పర్యటించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి కెఈ క్రిష్ణమూర్తి,మాజీ కేంద్ర సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,మాజీ మంత్రి కెఈ ప్రభాకర్,టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబులు పాల్గొన్నారు. స్థానిక ఆదోని రోడ్డులో ప్రమోద్‌కుమార్ వెంచర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పీడిస్తున్న కలియుగ భస్మాసురుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆ రోజు శివుడు భస్మాసురుడుకి వరం ఇస్తే శివుడి తలమీదే చేయి పెట్టాలని చూశాడని..ఈ భస్మాసురుడు ఒక్కచాన్స్ అంటూ మీ తలల మీద చేయిపెట్టాడన్నారు. రానున్న ఎన్నికల్లో మీ ఓటుతో ఆ భస్మాసురుడికి ఓడించే భాద్యత మీదేనని ప్రజలనుద్దేశించి అన్నారు. రా..కదలిరా..అని తాను పిలుపునిస్తే లక్షలమంది తరలిరావడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.

**పత్తికొండ,జనవరి 28,ప్రభాతవార్త** వైసిపి పాలనలో అవినీతి,అక్రమాలు పెరిగిపోయాయన్నారు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో..మార్పులు ఎలా ఉంటాయో.. ముందే గ్రహించి రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిషలు పనిచేస్తానన్నారు. గతంలో ఏ ప్రభుత్వంపైన ఇంత వ్యతిరేకత చూడలేదని ప్రస్తుత వైసిపి ప్రభుత్వంపై ఎన్నడూ లేనంతగా వ్యతిరేకత పెరిగిపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్నివర్గాల వారికి సమన్యాయం చేశామన్నారు. తెలుగువారు ఎక్కడున్నా వారిని అభివృద్ధి చేసేందుకు రెట్టింపు ఉత్సా హాంతో పనిచేస్తానన్నారు. వైసిపి నాయకులు నాకు వయసు గురించి మాట్లాడుతున్నారని అది నా నంబర్ మాత్రమేనని కొబ్బరికాయ కొట్టడానికి కూడా చేతకాని వారు,నడుమును కూడా వంచని వారు నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ట్రాక్ రికార్డు నాకు ఉందన్నారు. నాకు ఒక భాద్యత ఉందని నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడమే నా ధ్యేయమన్నారు. మిషన్ 2029కి భారతదేశంలో ఏపిని నంబర్‌వన్‌గా తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో భాగమే అమరావతి, పోలవరం, పరిశ్రమలు, ఇండస్ట్రీలు తేవడం జరిగిందని కానీ అవన్నీ కూడా దుర్మార్గుడు వచ్చి ధ్వంసం చేశాడన్నారు.



• వివరాలు 2లో

## నంద్యాల జిల్లా కలెక్టర్ బదిలీ...

: నంద్యాల జిల్లా నూతన కలెక్టర్ గా శ్రీనివాసులు...



**నంద్యాల, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా నుండి బదిలీపై శ్రీకాకుళం జిల్లా కు బదిలీ అయిన మనజీర్ జిలాని సామున్... ఆయన స్థానంలో ప్రకాశం జిల్లాలో పనిచే స్తున్న జెపి శ్రీనివాసులు ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

## నేడు కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం

- స్పందన కార్యక్రమం



**నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేం దుకు కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ కాన్ఫరెన్స్ హాలులో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సోమవారం ఉదయం 9.30గంటల నుండి ప్రారంభమయ్యే జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన ఆదేశించారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిలో కూడా ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ యధాతథంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## పోలీసు స్పందన కార్యక్రమం రద్దు

**నంద్యాల క్రైం, జనవరి 28, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో 29వ తేది సోమవారం నిర్వహించే పోలీసు స్పందన కార్యక్రమంను కొన్ని అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తెలిపారు. జిల్లా పరిధిలోని సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలతో వచ్చే ఫిర్యాదుదారులు ఈవిషయాన్ని గమనించి స్పందన కార్యక్రమానికి రావొద్దని ఎస్పీ తెలిపారు. అలాగే జిల్లా పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్లల్లో పోలీసు స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను పోలీసుస్టేషన్లల్లో, డీఎస్పీ, సీఐ కార్యాలయాల్లో అందజేయవచ్చని ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు.

## ఎం.ఐ.ఎం. కార్యకర్తలు వైకాపాలో చేరిక



**నందికొట్కూరు,జనవరి 28,ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డులోని ఎం.ఐ.ఎం.కార్యకర్తలు 20 మంది శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరు కలిసి కష్టపడి జగనన్నను తిరిగి సి.యం. చేసుకుందామని, కష్టపడి పని చేసిన వారికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఎం.ఐ.ఎం.కార్యకర్తలు మాట్లాడుతు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు పొందుతున్నామని, వైకాపా పాలనపై ఆకర్షితులమై చేరుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి,మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ జబ్బార్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్,అబుబకర్, ఆర్టీసీబాబు,చింతా విజ్జి,కౌన్సిలర్లు అల్లూరిక్రిష్ణ,చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# సంచలనం..!

- బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పాణ్యంపై పాగా...
- మిడుతూరు వేదికగా మాండ్ర రాజకీయ ఎత్తుగడ
- ధారా నీ దారి ఎటూ..?
- ఎక్కడో డొంక కదిలింది...!
- సిద్ధార్థ వెనుక అదృశ్య హస్తం ఎవరు..!?
- ఇరు పార్టీల రాజకీయ ఎత్తుగడ









సంచనాలకు పెట్టింది పేరు రాజకీయాలు.. ఏం జరుగుతుందో... ఎలాంటి నిర్ణయాలు తెరపైకి వస్తాయో... చివరి దాకా అంచనా వేయలేనిదే రాజకీయం... ఇక రాజకీయ ఎత్తుగడలకు తెర లేచినట్లే.. కొందరి నోళ్లు మూయించేందుకు టీడీపీ అభ్యర్థి ప్రకటన, గెలుపు కోసం ప్రకటించిన అభ్యర్థిని కాదని మరో వ్యక్తిని ఎన్నికల బరిలో దించే వ్యూహంలో వైకాపా... ఏది ఏమైనా అతిరథ మహారతులను స్థానభ్రంశం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టి సంచలన రాజకీయాలకు తెరలేపిన సీఎం జగన్.. నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ అసెంబ్లీ మిడుతూరు జయహో బీసీ బహిరంగ సభ వేదికగా గిత్త జయసూర్యను, మాండ్ర శివానందరెడ్డి ప్రకటించి పలువురు ప్రశ్నలకు.. కొందరినోళ్లు మూయించే ప్రయత్నం చేశారు.. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి టీడీపీ పార్టీలో చేరుతున్నారు.. తన మద్దతుదారులతో మంతనాలు జరుపుతున్నాడు. నంద్యాల ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే సీటు, లేదా నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థిగా తన మద్దతుదారుడిని ఎన్నికల బరిలో ఉండాలని, ఇలాంటి డిమాండ్లతో బైరెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడని నేడో రేపు టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నాడని ప్రచారం నియోజకవర్గంలో గత కొంతకాలంగా హాట్ టాపిక్‌గా మారింది.

**మిడుతూరు, జనవరి28, ప్రభాతవార్త;** బైరెడ్డి చేరికకు నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలు సుముఖంగా లేరని ప్రచారం కూడా జోరు అందుకుంది. దీనిపై నంద్యాల జిల్లాలోని పాణ్యం, నందికొట్కూరు నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఊహలే నిజమైతే మాండ్ర, గౌరులు ఎక్కడ బరిలోకి దిగుతారో, వారి పరిస్థితి ఏమిటనే ఊహాగానాలు ఊపిరి పోసుకున్నాయి. ఇవన్నిటికీ చెక్ పెడితే రాజకీయ ఎత్తుగడలో భాగంగా గత శనివారం రాత్రి మిడుతూరులో ఏర్పాటు చేసిన జయహోబీసీ బహిరంగ సభలో మాండ్ర నందికొట్కూరు నియోజక వర్గ టీడీపీ అభ్యర్థిని సభాముఖంగా ప్రకటించి సంచనాలకు తెరలేపి కొందరినోళ్లు మూయించే ప్రయత్నం చేశారని పలువురు అంటున్నారు.గిత్త జయసూర్య ప్రకటనతో నియోజకవర్గంలో తనకే గట్టి పట్టు ఉందనే విషయం మా ఒ(ఢ్ర చాటి చెప్పే ప్రయత్నం చేశారు.ఇది ఇలా ఉండగా....

• వివరాలు 2లో

## శ్రీశైల మల్లన్న సన్నిదికి.. పోటేత్తిన భక్తజనం

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి28,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి.భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. భకు _లు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసి పోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భకు _ల ఏర్పాట్లపై దేవస్థానం కార్య నిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగు తుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



## తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతున్న ముస్లింలు: టీజీ భరత్

**కర్నూలు న్యూసిటి, జనవరి 28, ప్రభాతవార్త:** కర్నూలులో ఉన్న ముస్లింలందరు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. రానున్న టిడిపి, జనసేన ప్రభుత వ్ంలో అన్నివర్గాల ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. 5వ వార్డులో నిర్వహించిన ముస్లింల ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర ్భంగా వార్డుకు చెందిన మియా బాషా, సయ్యద్ మోహిద్ ఖాద్రి, ముల్తానీ, హాబిబ్‌లు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలులో తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు బలోపేతం అవుతుందనా న్నరు. ఏ వార్డులో చూసినా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలని చూసు _న్నారని తెలిపారు. తాను గెలిస్తే మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా కృషిచేస్తానన్నారు. టిడిపి హయాంలో వచ్చిన ఉర్దు యూనివర్శిటిని ఇప్పటికి పూర్తిచేయలేదన్నారు. ఈప్రభుత్వంలో ఒక్కపరిశ్రమ కూడ తీసుకురాలేదన్నారు. తనను గెలిపించేందుకు పెద్ద ఎత్తున ముస్లింలు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్య క్రమంలో టిడిపి నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ, వార్డు నేతలు చెన్నారెడ్డి, బాలు, ఎజాస్, రాజేష్, ఫిదాయత్, లలితమ్మ, ఇంద్రజ, నాగరాజు, షఫి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## చెరువుపల్లెలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

- మంచినీటికి శాశ్వత పరిష్కారంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**బనగానపల్లె, జనవరి28,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామంలో రూ. 28లక్షలతో నిరి ్మంచిన ఓవర్‌హెడ్ ట్యాంక్,ఎంపి నిధులు రూ. 7లక్షలతో నిర్మించిన పంపింగ్ మెయిన్ లైన్,రూ. 15లక్షలతో నిర్మించిన డ్రిస్టిబ్యూషన్ లైన్,రూ. 15లక్షలతో మరో ఓవర్‌హెడ్ ట్యాంకు ఆధునీకరణ,రూ. 45లక్షలతో సీసీ రోడ్లు,రూ. 43.60లక్షలతో గ్రామ సచివాలయ భవనం,రూ. 20.80లక్షలతో నిర్మించిన వైఎస్సా ర్ హెల్త్ క్లినిక్ భవనాలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ సభ ్యలు పోచా బ్రహ్మానందరెడ్డిలు ఆదివారం ప్రారంభించారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిలు గ్రామ వైఎస్సా ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున గజమాలతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నిర్వహించిన సభలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామానికి గతంలో మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉండేదని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో రూ. 65లక్షలతో మంచినీటి శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు.గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో



గ్రామానికి రావాలంటే మొకాళ్లలోతు ఉండే బురదలో గ్రామంలోకి రావాల్సి ఉండేదన్నారు.నేడు సీసీ రోడ్లు ఏర్పాటుకావడంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయని తెలిపారు.నాడు ప్రజలకు ఏ పని,ఏ సంక్షేమ పథకం అందించా లన్నా కూడా ఒక రేటు ఫిక్స్ చేసి డబ్బులు దండుకున్న టీడీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు నేడు వైఎస్సా ర్ ప్రభుత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఏ ఒక్క రూపాయికి లంచాలకు తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి ఇంటి వద్దకే వస్తున్నాయని చెప్పారు.తెలుగుదేశం పార్టీ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి కుంటుపడిందని నేడు చెరువుపల్లె గ్రామంలో అభివృద్ధి పరుగులుపెడుతుందని చెప్పారు.ఇంకా ఈ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని దశలవారిగా సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే ఎవరి ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతిఒక్క లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు.2024 ఎన్నికల్లో తనను మళ్లీ ఎమ్మెల్యేగా బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ.శివరామయ్య, పంచాయతీరాజ్ ఇంజనీర్ మహేష్,గ్రామీణ నీటిపారుదలశాఖ ఇంజనీర్ సాయికృష్ణ,జిల్లా వైసీపీ యువజన విభాగం అధ ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి,బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి,చెరువుపల్లె గ్రామ సర్పంచ్ ఉసేన్,చిన్నపుల్లయ్య,గడ్డల బాషా, రామ సుబ్బ య్య, నాగయ్య, సూర్యనారాయణరెడ్డి, భూపాల్, డీలర్ నాగరాజు, ఉస్మాన్, రామకృష్ణుడు, నాగ మద్దిలేటి,చిన్నబాలాజీ,ఇమామ్ ఉసేన్, రామతీర్థం సర్పంచ్ సురేష్ నాయుడు, వెంకటాపురం నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణాపురం నాగేంద్ర,నందివర్గం శేఖర్‌రెడ్డి,పలుకూరు బాలుడు, బీరవోలు బాలిరెడ్డి,నందివర్గం మెటికల నారాయణ, కొట్టె రవి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ సచివాలయ సిబ్బంది,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంచలనం..!

(మొదటి పేజీ తరువాయి ) : వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా ధారా సుధీర్ పేరును వైకాపా అధిష్టానం ప్రకటించగానే అతను కర్నూలుకు చేరుకున్నారు. అయితే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ధారా సుధీర్‌ను నాయకులు పరిచయ కార్యక్రమం చేపట్టేలోగా ఆ పనికి బ్రేక్ పడింది. కారణం తెలియదు. ఇది అంతు పట్టని విషయం. వైకాపా ఎన్నికలవ్యూహాల సిద్ధం చేసుకునేలోపే ధారా సుధీర్ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారినట్లు సమాచారం. అతను వేచి చూసే ధోరణిలో ఉండాలని హైకమాండ్ నుంచి ఆదేశాలు అందినట్లు తెలిసింది. మరి నందికొట్కూరు వైకాపా అభ్యర్థి మారనున్నారా...? అదే జరిగితే కారణం ఏమిటి...? మరోవైపు సిద్ధార్థరెడ్డి పాణ్యం ఎమ్మెల్యే సీటు, అక్కడ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి బనగానపల్లె సీటు కేటాయింపుల మార్పులు చేర్పులు జరగబోతున్నట్లు సమాచారం. ఎందుకంటేమొదటి నుంచి సిద్దార్థ వెనుక ఉన్న అదృశ్య హస్తం ఎవరో తెలియదు కానీ పాణ్యం గడ్డపై పాగా వేయాలని సిద్దార్థ మొదటి నుంచి చాప కింద నీరులా పావులు కదుపుతున్నది అందరికీ తెలిసిన విషయమే. ఏదో అదృశ్య హస్తం సహకరిస్తుంది. అందుకే పాణ్యంపై ఎప్పుడూ సిద్దార్థ నోరు జారలేదు. అయినా పాణ్యం నాకు కావాలనే లక్ష్యంతో రాజకీయ అడుగులు వేస్తున్నాడు. అక్కడ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కూడా బలమైన నాయకుడే. గెలుపే ధ్యేయంగా సేకరించిన సమాచారంతో సీఎం జగన్ ఎంతో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు పరిస్థితులను బట్టి తెలుస్తుంది. మరి అలాంటప్పుడు నందికొట్కూరు వైకాపా అభ్యర్థి ఎవరు..? ఒకవేళ మార్పులు చేర్పులు నిజమైతే పాణ్యం సిద్దార్థకు కేటాయించి వెళ్తే, అక్కడ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్‌ను గెలిపించాల్సిన బాధ్యత సిద్దార్థ తీసుకోవాల్సిందే. ఒకవేళ సిద్దార్థకు పాణ్యం సీటు కేటాయింపు జరగకపోతే ఇక్కడ ప్రస్తుతం వైకాపా అభ్యర్థి ఎవరు అన్నది సస్పెన్స్. ఎందుకంటే వైకాపా అధిష్టానం నందికొట్కూరు వైకాపా అభ్యర్థిగా ధారా సుధీర్‌ను ప్రకటించడంతో ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్థర్ తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే పనిలో పడ్డారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ఆర్థర్ టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నాడనే ప్రచారం కూడా జోరందుకుంది. దీనికి ఎమ్మెల్యే మద్దతుదారులు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరి అంతలోనే గత రెండు రోజులుగా ఎమ్మెల్యే ఆర్థర్ మౌనంగా ఎందుకు ఉన్నాడనే విషయంపై పలువురు చర్చించుకోవడం కూడా జరుగుతుంది. అయితే ధారా సుధీర్ ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటే ఇక్కడ వైకాపా అభ్యర్థి ఎవరు...? గెలుపే ధ్యేయంగా సీఎం జగన్ తీసుకునే నిర్ణయాలు, ఇప్పటికే సంచలనంగా మారాయి. ఆ మార్పులు చేర్పులు మన కళ్ళ ఎదుట కనబడుతున్నాయి. మరి నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గాల మార్పులు, చేర్పులపై సీఎం జగన్ ఎలాంటి సంచలన నిర్ణయాలు తీసుకుంటాడో వేచి చూడాలి.

## గోనెగండ్ల నుంచి తరలి వెళ్లిన టీడీపీ నాయకులు



**గోనెగండ్ల జనవరి 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆదివారం పత్తికొండ పట్టణంలో చేపడుతున్న సభకు గోనెగండ్ల మండలం పలు గ్రామాలను నుంచి టీడీపీ నాయకుల ప్రత్యేక వాహనాల్లో భయలు దేరారు. టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఈసభకు హాజరవుతున్నారు. చంద్రబాబు ప్రసంగంను వినేందుకు సభను విజయవంతం చేసేందకు కార్యకర్తలు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపత య్యనాయుడు, పట్టణ అధ్యక్షుడు టి. రమేష్ నాయుడు, ఒంటెడుదిన్నె రమేష్‌ఆచారి, శివన్న, మిన్నల్లా, నూఅహ్మద్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఐరన్‌బండ భాషా, ఫకృద్దిన్, రామాంజినేయులు, ఉట్ల రంగస్వామి, రంజాన్, రమేష్‌నాయుడు, రఫీక్ పాల్గొన్నారు.

## తప్పుడు మాట్లాడితే.. ట్యాక్స్..!

(మొదటి పేజీ తరువాయి ) : రాష్ట్రానికే మోడల్‌గా మున్సిపల్ కార్యాలయం ముఖద్వారంతో ఆవిస్కరింపబడింది. వచ్చిపోయే అతితులకు జడ్పీ గెస్ట్ హైౌస్‌కూడా ఆదునికతతో సంతరించుకుని ప్రారంభించబడింది. అన్నింటికి మించి భావితరాలకు చదువే సంపదఅని భావించి స్టేట్‌కే మోడల్‌గా నిర్మించిన రెసిడెన్సియల్ స్కూల్ సైతం కేవలం ఏడాదిలోపే నిర్మాణాన్ని పూర్తిచేసుకుని విద్యార్థులకు చేరువైంది. డోన్‌లో కూరగాయల మార్కెట్ వెళ్ళాలంటేనే ముక్కుపుటాలెగరేసే రోజులనుంచి మోడరన్ మార్కెట్ బిల్డింగ్ ఆవిస్కరణతో పట్టణప్రజలు విముక్తులయ్యారు. మార్కెట్ కాంప్లెక్స్ సైతం ప్రారంభోత్సవాల పరంపరలో భాగమైంది.

**టిడిపి తప్పుడు నేతలపై బుగ్గన సంచలన వ్యాఖ్యలు:**

వందల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ది కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా వేలాదిమందితో కలిపి పట్టణ శివారున రెసిడెన్సియల్‌స్కూల్, ఏరియా ఆస్పత్రి ప్రారంభం అనంతరం అదే ప్రాంగణంలో పెద్దఎత్తున బహిరంగసభను నిర్వహించి మంత్రి బుగ్గన తనదైన శైలిలో ప్రసంగిస్తూ తాను చేస్తున్న అభివృద్దిని తప్పుపడుతున్న ప్రతిపక్ష నాయకులపై సైతం సంచలన వ్యాఖ్యలు చేసారు. ఎపి మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు అద్యక్షతన జరిగిన సభలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ డోన్‌లో జరుగుతున్నది అభివృద్ది కాదంటా... బిందెడునీళ్లురావుకాని స్విమ్మింగ్‌పూల్ అవసరమా... రోడ్డులేదు అంటూ గుంతల్లోకి దిగి సెల్ఫీఫోటోలతో చేస్తున్న టిడిపి నేతల ప్రచారంపై బుగ్గన ఫైర్ అయ్యారు. నోటికి ఏదిపడితే మాట్లాడేందుకు కొంచెమైనా సిగ్గుందాఅంటూ ప్రశ్నించారు. అదే ఫ్లోలో మంత్రి తప్పుడు మాటలపై పన్ను విదించే సిస్టం అమల్లోకి వస్తే బాగుండేదని అప్పుడు ఇలాంటి అబద్దాలు చెప్పే వారి నోళ్ళకు తాళాలు వేయవచ్చున్నారు. ఏమైనా వాగవచ్చు, ఎవరినైనా ప్రశ్నించవచ్చు...వాళ్ళకు కావాల్సింది నిజంకాదు... ఎందుకంటే అబద్దాలు చెప్పినా ఇంకంట్యాక్స్, సేల్స్‌ట్యాక్స్, జిఎస్‌టి ఎటువంటి పన్ను వుందదు. పన్ను విదించాలన్న రూల్‌వస్తే అప్పుడు ఇలాంటి తప్పుడు నేతలకు తగిన శాస్తి జరుగుతుందని టిడిపి ఇన్‌చార్జిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసారు. సెంటున్నర ప్లాట్ ఇస్తానంటూ అబద్దం ఎలా చెప్తారని ప్రశ్నించారు. ఒక్క డోన్‌లోని కార్డుదారులకు పంచాలంటేనే 800కోట్లు కావాలని ప్రజలు అమాయకులా నిన్ను నమ్మేందుకు అంటూ ఎద్దేవాచేసారు. మారుమూల గ్రామాలకు సైతం తారురోడ్డు, ఇంటింటికి తాగునీరు, రోడ్లు, స్కూల్‌బిల్డింగ్స్, హాస్పిటల్స్, రెసిడెన్నియల్ స్కూల్స్, పార్క్‌లు, నగరవనాలు, పాలిటెక్నిక్ కాలేజీ ఎన్నైనా చెప్పవచ్చుయని 2500కోట్లతో చేపట్టిన పనులు అభివృద్దికాదాయని ప్రశ్నించారు. అవకాశం ఇస్తే పాలించడం చేతకాక చంద్రబాబు తగదునమ్మానంటూ మళ్ళీ అబద్దాల హామీలు ఇచ్చేందుకు వస్తున్నారని పెద్దమనిషికి చిప్ అరిగిపోయినట్టు వుందని అన్నారు. 40ఏళ్ళ వయస్సులో మనసులో మాట అంటూ రాయితీలను తప్పుపట్టి, తాము ఇచ్చే సంక్షేమాలను ఇవ్వలేరంటూ ఎద్దేవాచేసిన ఆయన అంతకుమించి హామీలు ఇస్తున్నారే దాన్నేవిమనాలని అన్నారు

**తరలివచ్చిన జనసందోహం:**

బుగ్గన హయాంలో జరిగిన అభివృద్ది ప్రారంబోత్సవాలను పురస్కరించుకుని డోన్:లో ఏర్పాటుచేసిన బహిరంగసభకు నియోజకవర్గంలోని డోన్ పట్టణంతోపాటు, బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాలనుంచి పెద్దఎత్తున వేలాదిగా వైకాపా కార్యకర్తలు తరలివచ్చారు. ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో హాజరైన వారిలో మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అంతకుముందు వైకాపా కార్యకర్తలు బైక్‌ర్యాలీని కూడా భారీ వాహన శ్రేణితో పురవీదుల్లో నిర్వహించారు. బహిరంగసభ సందర్భంగా పట్టణంలోని వీదులన్నీ వైకాపా ఫెక్సీలతో ముస్తాబయ్యాయి. సభా వేదికపై మంత్రి బుగ్గన ప్రసంగానికి ముందు మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ కేశవయ్యాగౌడ్, ఆర్కిటెక్చర్ శ్రీదర్, పట్టణ ప్రముఖులు ఎల్ఐసి రంగారెడ్డిలు ప్రసంగించడగా వేదికపై మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది నాగభూషణంరెడ్డి, భాస్కర్‌నాయుడు, పోస్ట్ ప్రసాద్, టిఇ దినేష్‌గౌడ్, కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, జనార్దన్, టిఇ లక్ష్మిదేవి, సాదిక్‌అహ్మద్, మల్లికార్జునరెడ్డి, ఇంతియాజ్ కాలేసా, విమల, పాలుట్ల రఘురాం, ఆర్ట్ రమణ, రైల్వే నాగేంద్ర, జాకీర్‌హుస్సేన్, కురుకుంద హరిప్రకాష తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ భస్మాసురుడు జగన్‌మోహన్‌రెడ్డి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నేడు నా సంకల్పం ఇవన్నీ బాగు చేసి రాష్ట్రాన్ని ట్రాక్‌లో పెట్టడం నా భాద్యత అన్నారు. నేను పదవుల కోసం ఆరాటపడడం లేదని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. అందుకు ఐదుకోట్ల మంది స్టార్ క్యాంపెనర్ కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు తనకు సహకరించి తెదేపా-జనసేన కూటమిని ఆశీర్వదించాలన్నారు. కర్నూలు జిల్లాకు ఎయిర్‌పోర్టు తీసుకొచ్చిన ఘనత తమదేనన్నారు. ఒక టీకొట్టులో లేదా ఒక బస్సులో లేదా ఒక రచ్చబండలో చర్చపెట్టి నేను ఏమి చేశాను..జగన్ ఏమి చేశాడో..బేరేజు చేసుకోవాలన్నారు. జగన్ పాలనలో యువతకు ఉద్యోగాలు వచ్చాయా..జాబ్‌క్యాలెండర్ వదిలాడా..మద్యపాన నిషేదం చేశాడా..అని ప్రశ్నించారు. రాయలసీమకు నీరు రావాలంటే శ్రీశైలం, తుంగభద్ర నుండి రావాలన్నారు. గోదావరి నీరు రాయలసీమకు తీసుకురావడమే నా సంకల్పమన్నారు. పట్టిసీమ ద్వారా 128టిఎంసిల నీరు తీసుకొస్తానన్నారు. 2024ఎన్నికల్లో తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి వస్తే యువగళం కింద ఏడాదికి 4లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. డిఎస్‌సిని వదిలి జాబ్‌క్యాలెండర్ ఇస్తామన్నారు. వలసలు వెళ్లకుండ వర్క్ ఫ్రమ్ హోం ఇస్తామన్నారు. ప్రతి ఆడబిడ్డకు రూ.1500లు, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.15వేలు అందిస్తామన్నారు. అలాగే మహిళలందరికి ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఏపిని అభివృద్ది చేసే భాద్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్‌లోని 7నియోజకవర్గాల ఇంచార్జ్‌లు కోట్లసుజాతమ్మ, మీనాక్షినాయుడు, తిక్కారెడ్డి, జయనాగేశ్వరరెడ్డి, టిజి భరత్, గుడిసె కృష్ణమ్మ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మాయిపల్లె తాగునీటి సమస్యకు పరిష్కారం

**- ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**

**కొలిమిగుండ్ల, జనవరి28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని ఉమ్మాయిపల్లెతండా గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ ఎస్. లక్ష్మిదేవి, పీరునాయక్, బి. కె. నాయక్, శ్రీను నాయక్, లక్ష్మిరామ్ నాయక్ తదితరులు ఉమ్మాయిపల్లెతండా పంచాయతీలో తాగునీటి సమస్య పై బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ప్రజాప్రతినిధులు గ్రామ సమీపంలో ఆదివారం నూతన బోరుబావిని తవ్వించారు. బోరుబావిలో నీరు పుష్కలంగా పడడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మాయిపల్లెతండా పంచాయతీ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, జయనాయక్‌లు వెల్లడించారు.



## బిసి సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రేరణ తరగతులు



**ఆత్మకూరు జనవరి28, ప్రభాతవార్త:** జిల్లాలో బిసి సంక్షేమ వసతి గృహాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించడం జరిగిందని జిల్లా బిసి సంక్షేమ సాధికారిక అధికారిణి లక్ష్మిదేవి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బిసి కళాశాల వసతి గృహంలో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలో విద్యార్థులో దాగి ఉన్న నైపుణ్యంను వెలికి తీసే విదంగా ఈ కార్యక్రమాని చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రేరణ తరగతుల ద్వార విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. 5 ప్రీ మెట్రిక్ వసతి గృహాలకు సంబందించిన ఆత్మకూరు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వసతి గృహ సంరక్షణ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు కావాల్సిన విద్యాబోధన అందించామన్నారు. త్వరలో జరగబోయో పది పరీక్షలో విద్యార్థులు అత్యదిక ఉతిర్ణత సాధించేందుకు బిసి సంక్షేమ వసతి గృహాల సంరక్షణ అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ హెచ్‌డబ్ల్యు షబీర్, గౌడ్, పలు వసతి గృహాల వార్డన్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో లైన్‌మెన్ మృతి

**సిబెళగల్, జనవరి28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్‌కు చెందిన లైన్‌మెన్ గొల్ల ఆవుల మద్దిలేటి(43) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. వివరాల మేరకు గొల్ల ఆవుల మద్దిలేటి లైన్‌మెన్‌గా నియోజకవర్గంలోని గూడూరులో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తుండేవారు. అయితే గత కొంత కాలంగా మద్దిలేటి అనారోగ్యంతో బాధపడుతుండేవారు. ఇందులో భాగంగానే ఆయన కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆదివారం కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. మద్దిలేటి మృతి చెందిన విషయం తెలుసుకున్న గూడూరు విద్యుత్ ఏఈ, సిబ్బంది సంతాపం తెలియజేశారు. మద్దిలేటికి భార్యతోపాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ - వృథా అవుతున్న తాగునీరు



**కొలిమిగుండ్ల, జనవరి28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్ల మోడల్ స్కూల్ సమీపంలోని కాలనీలో పైప్‌లైన్ పెద్దఎత్తున లీకేజీ అవుతుండడంతో ఎంతో విలువైన తాగునీరు వృథాగా పోతుంది. మోడల్‌స్కూల్ కాలనీ ప్రజల కోసం గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన ప్రధాన తాగునీటి పైప్‌లైన్ గత కొద్ది రోజులుగా పెద్దఎత్తున లీకేజీ అవుతుంది. నీరంతా వృథాగా పోవడంతోపాటు కాలనీలో పై ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలకు తాగునీరు సరఫరా కావడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. దీంతో ప్రజలకు నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. తాగునీటి సరఫరా బాగానే ఉన్నా పైప్‌లైన్ లీకేజీ కారణంగా ప్రజలకు నీరు అందడంలేదు. సంబంధిత అధికారులకు విషయం తెలిపిన సమస్యను పరిష్కరించడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. పైప్‌లైన్ లీకేజీని అరికట్టి విలువైన తాగునీరు వృథా కాకుండా చూడడంతోపాటు కాలనీవాసులకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మేం అందించిన విద్యతో స్థిరపడడం ఆనందదాయకం

**- చంద్రయాన్-3లో సలీమ్ పనిచేయడం పాఠశాలకే గర్వకారణం**

**- పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**



**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:** ఎప్పుడో 1994-95లో మేం అందించిన విద్యతో అందరు విద్యార్థులు ఉన్నతస్థాయిలో స్థిరపడి అందులోను దేశ ప్రగతిని ప్రపంచానికి చాటిన చంద్రయాన్-3లో ఈ బ్యాచ్‌కు చెందిన విద్యార్థి సలీమ్ శాస్త్రవేత్తగా పనిచేయడం మరెంతో ఆనందదాయకమని ఉపాధ్యాయులు నాగభూషణం, రామ్‌శర్మ, ఆదినారాయణ, మల్లికార్జున, తిరుపాలయ్య, ఉర్దూ ఉపాధ్యాయుడు అన్నారు. ఆదివారం స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల యందు 1994-95 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా ఆనాడు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను సత్కరించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము 29 ఏళ్ల నాడు చెప్పిన విద్యను గుర్తు పెట్టుకుని గురువులుగా గుర్తించినందుకు అభినందనీయమని వారన్నారు. ఇందులోను పలువురు పారిశ్రామికవేత్తలుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, శాస్త్రవేత్తలుగా సైతం ఎదగడం మా ఉపాధ్యాయ జీవితానికి సార్థకమని ఆనందం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్త సలీమ్, సబ్ ఇంజనీర్ బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ తమకు ఆనాడు బోధించిన గణిత, భౌతిక శాస్త్రాల అంశాలు జీవితంలో నేటికి ఎంతో ఉపయోగకరంగా, మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. నాడు అట్టడుగున జీవిస్తున్న మా కుటుంబాలకు ఆనాడు గురువులైన మీరు అందించిన విద్య ద్వారానే నేడు ఉన్నతస్థాయిలో జీవిస్తున్నామని కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుల్లో స్వర్గస్తులైన చిదంబరం శాస్త్రి, నారాయణశెట్టి, నారాయణరెడ్డి, వేణుగోపాలచారి, ఫణీంద్ర శర్మ, డి. వి. శేషయ్యతోపాటు మరణించిన ఉపాధ్యాయులకు శ్రద్దంజలి ఘటించారు. అలాగే తమతోపాటు చదివి టాపర్‌గా నిలిచిన కృష్ణవేణి తమ మధ్య లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆమెకు శ్రద్దంజలి ఘటించారు. అనంతరం ఉపాధ్యాయులకు దంపతులతో కూడిన జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో జనార్ధన్, అనుముల శంకర్, వీరాంజనేయులు, ఎల్. రవి, నాగేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, హరికృష్ణ, శ్రీనివాసులు, రేగిమాను సుబ్బయ్య, సుశీలమ్మ, పద్మావతి, నాగలక్ష్మి, మహేశ్వరి, రాధారాణి, గణేష్, విష్ణు, చిన్నరాజు, సతీష్, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొలనుభారతిక్షేత్ర అభివృద్ధి పై ప్రభుత్వం దృష్టి సాధించాలి

**కొత్తపల్లి, జనవరి28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షేత్రమైన కొలనుభారతి క్షేత్రం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సాధించాలని కాకనూరు పీఠం పీఠాధిపతి శివయోగేంద్రసరస్వతి స్వామి అన్నారు. ఆయన ఆదివారం కొలనుభారతి క్షేత్రాన్ని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమయానుసారంగా పూజ కార్యక్రమాలు నిర్వహించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అమ్మవారి పూజ కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నాడు. నిలిచిపోయిన నూతన ఆలయ నిర్మాణం అభివృద్ధి పై కమీషనర్‌ను కలుస్తామన్నారు.



## తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, కీ.శే.బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం

**- వారి కుమారులు తమ సొంత నిధులు రూ.11లక్షలు వెచ్చించి శాంతిరథం ఏర్పాటు**

**- శాంతిరథాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బీసీ, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డి**



**బనగానపల్లెరూరల్, జనవరి28, ప్రభాతవార్త:** తమ తల్లిదండ్రులైన కీ. శే. బీసీ గుర్రెడ్డి, కీ. శే. బీసీ లక్ష్మమ్మ, సోదరుడు కీ. శే. బీసీ బాలతిమ్మారెడ్డిల జ్ఞాపకార్థం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డిలు తమ సొంత నిధులు రూ. 11లక్షలు వెచ్చించి శాంతిరథాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ సోదరులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో మృతి చెందిన వారి పార్థివదేహాలను స్మశానవాటికకు తరలించడానికి శాంతిరథం మరియు ఫ్రీజర్ బాక్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. అదే విధంగా తమ తల్లిదండ్రులు, సోదరుడు జ్ఞాపకార్థం వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ శాంతిరథం, ఫ్రీజర్ బాక్స్‌ను కుల, మతాలకు అతీతంగా నియోజకవర్గంలో మృతి చెందిన అన్ని వర్గాల వారికి అంతిమయాత్ర దహన సంస్కారాల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వారు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. శాంతిరథం మరియు ఫ్రీజర్ బాక్స్ అవసరమైన వారు లక్ష్మిరెడ్డి 6305949418 నంబర్‌కు ఫోన్‌చేసి ఉచితంగా వినియోగించుకోవచ్చునని వారు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం నేటి యువతరం ఆదర్శంగా నిలవాలి



**ఆత్మకూరు జనవరి28, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయాల కోసం నేటి యువతరం ఆదర్శంగా నిలచి హక్కుల సాధనకై ఉద్యమానికి సిద్దంగా ఉండాలని అంబేద్కర్ ఇండియన్ మిషన్ నంద్యాల జిల్లా కార్యదర్శి సగినాల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దళిత వాడలను ప్రత్యేక పంచాయతీగా గుర్తించి మనవాడ మన పంచాయతి మన పాలన అంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. దళితులకు అధికారం వస్తే బాగుంటుందని వివరించారు. అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపకులు సునిల్ కుమార్ అడుగు జాడలో నేటి యువతరం నడవాలని వివరించారు. ప్రభుత్వాలు కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టి అధికారం మనకు వస్తుందని వారితో చెప్పడం జరుగుతుందని అన్నారు. రూ.10కోట్లు ఖర్చు పేట్టే అధికారం మనకు వచ్చే విదంగా దళితులందరు ఏకం కావాలని వివరించారు. దళితులే అత్యదికంగా ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గాలలో ఎంఎల్‌ఏ అభ్యర్థులుగా నిలవాలని పిలుపు నిచ్చారు. నేటికి దళిత కాలనీలో విద్యా, వైద్యం, అభివృద్ది లేక ఎంతో మంది ప్రాణాలు అర్పిస్తున్నారని వివరించారు. త్వరలో జరగబోయో అంబేద్కర్ పోరాటాలకు యువతరం సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చెన్నకేశవులు, ఆర్‌టిసి నాగేంద్ర, విశ్వనాద్, తదితరులు పాల్గొన్నారు.

## తడకపల్లె తెలుగు దేశంకు బారీ షాక్



**నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలోని కల్లూరు మండలంలో తెలుగు దేశం పార్టికి బారీ షాక్ తగిలింది. పార్టి అద్యక్షులు ఉమ్మడి జిల్లాలోని పత్తికొండలో ఉండగనే పాణ్యం నియోజక వర్గంలోని తడికపల్లె తెలుగు దేశం పార్టికి చెందిన 20కుటుంబాలు అ పార్టిని వీడి కాటసాని. రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థము పుచ్చుకున్నారు. వివరాలోకి వెల్లితే కల్లూరు మండలంలోని తడికపల్లె గ్రామంలో రాముడు, మద్దమ్మ, సంజీవయ్య, సంతోషమ్మ, లక్ష్మన్న, లక్ష్మిదేవి, వేణుగోపాల్, రామాంజనేయులు, లక్ష్మిదేవి, అంజనేయులు మాదేవి, సంజీవయ్య, అఖిల, చిట్టెమ్మ, సంధ్య, వేంకటేశ్వరమ్మ, స్వాములు, బాస్కరు, తదితరులు ఈరోజు ఎంఎల్‌ఎ సమక్షంలో పార్టి తీర్థము పుచ్చుకున్నారు. అయితే ఈరోజే తెలుగు దేశం పార్టి అద్యక్షులు పత్తికొండలో రా కదలిరా నిర్వహిస్తుండగా వైసిపిలోకి కదలి వెళ్లడము విశేషము.

## తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు న్యాయం

**- వచ్చే ఎన్నికల్లో బీసీజేఆర్ గెలుపు తథ్యం : గోవిందు నాయుడు**



**కొలిమిగుండ్ల, జనవరి28, ప్రభాతవార్త:** విశ్వ విఖ్యాత నట సర్వభౌముడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి బోయ గోవిందు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని షిరిడి సాయిబాబా ఆడిటోరియంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తేదేపా బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు, వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షులు బెలుం ఉసేనయ్యలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డి గెలుపు తథ్యమని బలహీన వర్గాలకు అండగా నిలచే బీసీ జనార్దన్‌రెడ్డి గెలిపించాల్సిన బాధ్యత బిసిల పై ఉందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి బీసీ జనార్దన్‌రెడ్డి గెలిస్తే హోంమంత్రి అయ్యే అవకాశం ఉందంటూ జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని గోవిందు నాయుడు పేర్కొన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ముందు నుంచి బిసిల పార్టీగా గుర్తింపు ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నియోజకవర్గ సమన్వయకర్త వి. ఆర్. లక్ష్మిరెడ్డి, మూలే ఉసేన్‌రెడ్డి, బందార్లపల్లె కళ్యాణ్‌రెడ్డి, ఉమ్మాయిపల్లె గోపాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కల్వటాల కామిని కృష్ణ రంగారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

**- ఆర్థికబకాయిలు చెల్లించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు : ఎస్టీయు**




**కర్నూలు విద్య, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న 11 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు సంబంధిత గత నాలుగున్నర సంవత స్రాల నుండి పెండింగ్‌లో ఉంచిన పీఆర్సీ, డిఏ , సరెండర్ లీవులు, జడ్పీపిఎఫ్, ఎపీజిఎల్ఐ రుణాలు సుమారుగా రూ.18 వేల కోట్లను వెంటనే చెలి ్లంచాలని, సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టీకే జనార్ధన్‌లు హెచ్చరించారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి టీకే జనార్ధన్ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి అనాడు ప్రతిపక్షనేతగా అధికారంలోకి రాకముందు పాదయాత్రలో గల్లీ గల్లీన మేం అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేస్తామని హామి ఇచ్చి మేనిఫెస్టోలో చేర్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగున్నర సంవత స్రాలు అవుతున్నప్పటికి సిపిఎస్‌ను రద్దుచేయకపోగా దాని స్థానంలో దుర్మార్గమైన జిపిఎస్ తీసుకురావడం పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. జిఒ 117ను వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోవు రోజులో అన్ని సోదర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే ఏప్రిల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న 13 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల వారి కుటుంబాలు కలిసి 65 లక్షల మంది ఓటర్లు నీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈకార్య క్రమంలో శ్రీధర్, గోవింద్, శేఖర్, మహమ్మద్ షఫీ, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయమే లక్ష్యంగా పనిచేయండి



**బేతంచెర్ల, జనవరి28, ప్రభాతవార్త:**
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాలని నంద్యాల పార్లమెంట్ ఐ టీడీపీ కో ఆర్డినేటర్ సోహేల్ రాణా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జ్ బుగ్గానిపల్లె రమేష్‌ల అధ్యక్షతన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోహేల్ రాణా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మిని మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి చొచ్చుకెళ్లేలా పనిచేయాలని యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లకు, నాయకులకు, కార్యకర్తలకు ఆయన సూచించారు. అలాగే ఓటర్ జాబితా వెరిఫికేషన్‌లోను వివిధ అంశాలను గురించి ఎలా పరిశీలించాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, టౌన్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2న తలనీలాలు,టెంకాయల వేలం

**దేవనకొండ, జనవరి 28, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు భక్తాదులు సమర్పించుకోబడు తలనీలాలు, టెంకాయలు విక్రయించుకొనుటకు ఫిబ్రవరి 2వ తేదీన బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే ప్రతి పాటదారుడు తలనీలాల వేలంపాటకు రూ.50వేలు దరవత్తు, టెంకాయల వేలంకు రూ.10వేలు దరవత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. దేవస్థానంకు బకాయిలు ఉన్నావారు కానీ, దేవస్థానంతో ఎట్టి లావాదేవీలు ఉన్నవారు పాటలో పాల్గొనరాదన్నారు. ఈ వేలం కాల పరిమితి 29-1-2024 నుండి 28-1-2025వరకు ఉండునన్నారు. హిందూమతస్తులు తప్ప అన్యమతస్తులు వేలంపాటలో పాల్గొనరాదని తెలియజేశారు. హెచ్చు పాటదారుని డిపాజిట్ తప్ప మిగతావారి డిపాజిట్ వేలంపాట ముగిసిన వెంటనే వాపసు చేయబడునన్నారు.

## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, జనవరి 28, ప్రభాతవార్త :**



మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ, మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## వడ్డెమాన్ వద్ద తెలంగాణ మద్యం పట్టివేత

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:**



బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని వడ్డెమాను గ్రామంలో హైస్కూల్ వద్ద తెలంగాణకు 20 మద్యం బాటిళ్ళను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లుగా ఎస్సై పి.నాగార్జున తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి రోజు అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డుకట్టు వేసేందుకు తనిఖీలు చేస్తున్నామని అందులో బాగంగా ఆదివారం బ్రాహ్మణకొట్కూరు ఎస్సై వాహనాలను తనిఖి చేస్తుండగా తెలంగాణ రాష్ట్రంలోని అలంపూరులోని జోగులాంబ వైన్‌షాప్ నుండి 20 మద్యం బాటిళ్ళను బైక్‌పై డి.ముర్తుజావలి అనే వ్యక్తి తీసుకెళుతుండగా పట్టుకొని 18 రాయల్ స్టాగ్, 2 ఓల్డ్‌మంక్ బాటిళ్ళను స్వాధీనం చేసుకొని బైక్ సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

## నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రభాతవార్త**
శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు గల్లా గుండయ్య సికింద్రబాద్ రాణి కన్‌స్ట్రక్షన్ ప్రవేట్ లిమిటెడ్ వారు రూ.25,00,000/-లు విరాళమును దాతలు ఆదివారంనాడు దేవస్థానం ఈఓ పెద్దిరాజుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళాలు అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు. ఈ కార్యక్రమంలో సహయ కమీషనర్ హెచ్.జి.వెంకటేష్, ప్రజాసంబందాల ఆదికారి టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలి




**కర్నూలు విద్య, జనవరి 28, ప్రభాతవార్తః**
విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన దేశభక్తిని కూడ అలవర్చుకోవాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందడానికి ఉపయోగపడే పౌరులుగా తయారవుతారని శ్రీకష్ణదేవరాయల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు అన్నారు. ఆదివారం స్థానిక టీజీవి కళాక్షేత్రం నందు రాయల్ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (రోపా) అధ్వర్యంలో బలిజ మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ బాగా చదువుకుంటున్న బలిజ విద్యార్థులకు గత 20 సంవత స్రాలుగా ఉపకార వేతనాల పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికి వరకు తెలుగు రా ష్ట్రాల్లో రూ.21 కోట్లు తమ శ్రీకృష్ణ దేవరాయల చారిటబుల్ ట్రస్ట్ నుంచి నిధులు అందించామని ఆయన తెలిపారు. ట్రస్ట్‌ద్వారా ఉపకార వేతనాలు పొందిన వారు ఉన్నత విద్యలు అభ్యసించి దేశానికి ఉపయోగపడేవిధంగా మంచి మంచి రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఉపకార వేతనాల కొరకు కోట్లాది రూపాయలు ఎందుకు వెచ్చిస్తున్నారని కొందరు అడిగారని చిన్నప్పటి నుంచి పేదరికంలో పెరిగిన తాను స్కాలర్‌షిప్‌ల ద్వారానే విద్యను అభ్యసించానని అలా వచ్చిన డబ్బు తోనే సొంతంగా వ్యాపారాలు స్థాపించి ఈరోజు ఈస్థాయికి వచ్చానని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రోపా సభ్యులు, బలిజ సంఘం నాయకులు డా.వై సత్యనారాయణ, డా.కులాయప్ప, కోనేటి చంద్రబాబు, పత్తి ఓబులయ్యా శెట్టి, విజయ్‌కుమార్, రిటైర్డు ప్రిన్సిపాల్ కొట్టి చెన్నయ్య, మల్లిఖార్జున మూర్తి, చింతలపల్లి రామకృష్ణ, రాజారామ్ కోనేటి వెంకటేశ్వర్లు, దంతల రమణ, గంధం శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**వెలుగోడు, జనవరి 28, కప్రభాతవార్త:**



స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఆదివారం బల్లని సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు లాలం రామకృష్ణ, అమ్మవారి శాల సంఘం అధ్యక్షులు లాలం సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలు చర్చించిన అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా బచ్చు రాము,, ఉపాధ్యాక్షులుగా సోమచంద్రశేఖర్, సూర సత్యనారాయణ, బొగ్గరపు లక్ష్మినారాయణ, లాలు మల్లికార్జున, కార్యదర్శిలుగా సంబు రామయ్యా, పరచూరి కుమార్, సహాయ కార్యదర్శిలుగా లాలం శ్రీనువాసులు, అబ్దుల్లాపురం రమణ, సాంబయ్యా, ఎస్.గోపాలకృష్ణుడు, కమిటీ సభ్యులుగా సోమ సతీష్, పలుకూరు శ్రీనువాసులు, దొంతు బాల నరసింహ్మయ్య, వి.హెచ్.లక్ష్మినారాయణ, వరద రవిబాబులు ఎన్నిక అయినట్లుగా కార్యదర్శి తెలిపారు.

## రీ సైక్లింగ్ ఆర్ట్‌లో ప్రతిభచాటుతున్న ఫణీంద్ర కుమార్

**- ఫణీంద్ర కుమార్ ప్రతిభను గుర్తించి ఘనంగా సన్మానించిన బీసీ రాజారెడ్డి**
**- నగదు పురస్కారంతోపాటు మెమెంటో అందజేసిన బీసీ రాజారెడ్డి**
**- వ్యర్థాలతో ఆకట్టుకునే కళాకృతులు చేస్తుండటం అభినందనీయం**
**- భవిష్యత్తులో మరెన్నో అద్భుత కళాకృతులు రూపొందించాలని సూచించిన బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, జనవరి28, ప్రభాతవార్త:** రీ సైక్లింగ్ ఆర్ట్‌లో భాగంగా వ్యర్థాలతో వివిధ కళాకృతులను రూపొందిస్తున్న ఫణీంద్ర కుమార్ అభినందనీయుడని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామానికి చెందిన ఐతా నాగరాజు, సుభాషిణి దంపతుల కుమారుడు ఐతా ఫణీంద్ర కుమార్ డిగ్రీ వరకు చదువుకుని రీ సైక్లింగ్ ఆర్ట్ పై ఆసక్తితో ఖాళీ సిగరెట్ ఫ్యాకెట్లు, ప్లాస్టిక్ బాటిల్స్, ఫ్యాబ్రిక్స్ తదితర వ్యర్థాలతో పలు రకాల ఆకృతులను తయారుచేసేవారు. అందులో భాగంగానే ఖాళీ సిగరెట్ ఫ్యాకెట్లతో ఏడు ఇంచులు ఉండే ఒంటె ఆకృతిని అద్భుతంగా తయారుచేసి 2021 డిసెంబర్ నెలలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ వారిచేత అవార్డు, మెడల్ సర్టిఫికెట్‌ను పొందారు. అలాగే 2022 జనవరిలో ఏషియా బుక్ ఆఫ్ వారు, ఫిబ్రవరి నెలలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు ఫణీంద్ర కుమార్ ప్రతిభను గుర్తించి అవార్డులు, మెడల్స్‌ను అందజేశారు. అదే విధంగా 2023 డిసెంబర్ 29వ తేదిన పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని గురునానక్ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ అవార్డ్స్ షోలో ఫణీంద్ర కుమార్‌ను ప్రత్యేకంగా సన్మానించి అవార్డు, మెడల్‌ను అందజేశారు. ఫణీంద్ర కుమార్ ప్రతిభను గుర్తించి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తన కార్యాలయంలో ఆదివారం ఉదయం ఫణీంద్ర కుమార్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించడంతోపాటు మెమెంటో, నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఫణీంద్ర కుమార్ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించడం జరిగిందన్నారు. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయిన దిగాలు పడకుండా ఎంతో మనోధైర్యంతో డిగ్రీ వరకు చదువుకుని పర్యావరణానికి హానికరమైన వ్యర్థాలతో అందమైన కళాకృతులను తయారుచేస్తుండడం అభినందించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పర్యావరాణానికి ఎంతో హానికరమని దానిని నివారించడం కోసం ఫణీంద్ర కుమార్ తన వంతుగా రీ సైక్లింగ్ ఆర్ట్‌లో భాగంగా వివిధ రూపాల్లో ఆకృతులను తయారుచేసి అవార్డులు, మెడల్స్‌ను సొంతం చేసుకోవడం చాలా సంతోషమన్నారు. బనగానపల్లె మండలవాసికి ఇన్ని అవార్డులు రావడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. అలాగే ఫణీంద్ర కుమార్ భవిష్యత్తులో మరిన్ని కళాకృతులు తయారుచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధా ్యయులు రామసుబ్బయ్య, బొబ్బల మహేశ్వరరెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, కోట సుబ్బరాయుడు, ఏచూరి సుబ్రహ్మణ్యం, తెల్లపూరి సుబ్బరాయుడు, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థరాజుకు డా.బాబు జగ్జీవన్‌రామ్ అచీవ్‌మెంట్ అవార్డు

**గడివేముల, జనవరి28, ప్రభాతవార్త;**



గుంటూరులో జరిగిన 13వ సిలబం స్టేట్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కి నంద్యాల జిల్లా నుంచి నంద్యాల జిల్లా నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యా సంఘం సెక్రటరీ సిద్ధార్థరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ సిలబం అసోసియేషన్ సభ్యులు ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ, సిలబం స్టేట్ సెక్రటరీ క్రిస్టోఫర్, అశోక్, వివిధ జిల్లాల సెక్రటరీలు సిద్ధార్థరాజ్‌ను డా.బాబు జగ్జీవన్‌రామ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.

## పగిడ్యాలగ్రామపంచాయతీలో పనిచేస్తున్న పెరుమాళ్ళ రాముడు మృతి



**పగిడ్యాల, జనవరి 28, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పెరుమాళ్ళ రాముడు అలియాస్ ఏసన్న (75) ఆదివారం ఉదయం మృతి చెందాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం తెలియడంతో మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న ఏసన్న భౌతిక కాయాన్ని సందర్శించి నివాళ్ళుఅర్పించారు. భార్య మరియమ్మ కుటుంబసభ్యులను ఓదార్చి మృతికి సంతాపం తెలియారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతిని మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న తెలిపారు. ఈ కార్యక్రరరమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, వేల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు గంధం ఉశేనమ్మ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:**



పట్టణంలోని 21వ వార్డులో రూ.5లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పట్టణంలో కోట్లాది రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పలు అభివృద్ధి పనులు చేట్టామని ఇంకా దశలవారిగా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కురువ శ్రీను, మద్దిలేటి, సురేష్, శేషు, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆర్థిక సహాయం

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:**



పట్టణంలోని కర్నూలు రోడ్డులోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న సునీత ఆమె భర్త చిన్న ఇద్దరు క్యాన్సర్ వ్యాధికి గురి అయ్యారు. ఈ విషయం తెలిసిన ఏపి శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి వారికి రూ.20 వేలు ఆర్థిక చేశారు. ఆదివారం ఆర్థిక సమాయాన్ని వారు ఇన్‌చార్జ్ బ్రహ్మయ్య ఆచారి, విద్యా కమిటీ చైర్మన్ మద్దిలేటి, వైకాపా నాయకులు అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు



**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బిఎస్‌విజయాంద్ర ఆదివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి. పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు ఉన్నారు.

## రా కదలిరా సభకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు



**సిబెళగల్, జనవరి28, ప్రభాతవార్త:**
సిబెళగల్‌తోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు సిబెళగల్ మండల టీడీపీ అధ్యక్షులు గోవిందు గౌడ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజుల పిలుపు మేరకు వారి ఆధ్వర ్యంలో ఆదివారం పత్తికొండలో నిర్వహించిన రా కదలిరా సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తుండడంతో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు 20 వాహనాల్లో తరలివెళ్లారు. ఈ మేరకు గోవిందు గౌడ్, నాగరాజులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందడంతోపాటు ప్రజలకు సంక్షేమ ఫలాలు దకు ్కతాయని వారు తెలియజేశారు. వచ్చే ్చ ఎన్నికల్లో ప్రతిఒక్కరు టీడీపీకి ఓటువేసి చంద్రబానాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. తరలివెళ్లిన వారిలో తిమ్మనదొడ్డి క్రరె తాత, పోలకల్ నెహన్య, పలుకుదొడ్డి హనుమంతు గౌడ్, గుంద్రేవుల రామాంజనేయులు, బెళగల్ ఎర్రబుడ్డా, గంపరాజు వెంకటేష్, ప్రభుదాసు, కప్ప రామాంజి, దేవదాసు, తిమ్మన్న, కార్యకర్తలు ఉన్నారు.

**శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం**
కందుకూరు(గ్రా.), కోసగి (మం.), కర్నూలు జిల్లా.
**e-Procurement Tender**
**NIT No.P/COE/1487/2022-63 Dt.18/12/2023**
దేవాలయ పున:నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
**ఇట్లు ధర్మకర్త**

# రా..కదలిరా..కార్యక్రమానికి తరలివెళ్లిన తెలుగుతమ్ముళ్లు

**హొళగుంద, జనవరి 28, ప్రభాతవార్త :** తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా పత్తికొండలో రా..కదలిరా.. కార్యక్ర మానికి హొళగుంద మండలం నుండి తెలుగుతమ్ముళ్లుగా భారీగా తరలి వెళ్లారు. తెదేపా మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు గోవిందుగౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం, బిజె పంపాపతి, హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డిల ఆద్వర్యంలో దాదాపుగా 2బస్సులు, 40 వాహనాల్లో పత్తికొండకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో జగన్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. ఒక్కచాన్స్ అంటూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం-జనసేన కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుతోనే పట్టణ, గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.



రాబోయే ఎన్నికల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**- సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**

**ఆదోని,జనవరి 28,ప్రభాతవార్త**
నిరుద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలు అన్నారు. ఆదోని బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న విమల రీజెన్సీ 5స్టార్ హోటల్ మరియు కన్వెన్షన్ సెంటర్ నందు,విమల రీజెన్సీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అథారిటీ మరియు స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో యువతీ,యువకుల కొరకు మినీ జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ముందుగా సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతీ,యువకులు ఆర్థిక,సామాజిక అభ్యున్నతికి దోహదపడే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలని ఎమ్మెల్యే యువతకు సూచించారు. ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13లక్షలకోట్ల విలువైన పెట్టుబడులలో భాగంగా విమల 5స్టార్ హోటల్ మరియు కన్వెన్షన్ సెంటర్ ఆదోనిలో ఏర్పాటు కావడం విశేషమని పేర్కొన్నారు. విమల రీజెన్సీ




5స్టార్ హోటల్ యజమాని పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మాతృభూమికై సేవ చేయాలన్న తపనలో భాగంగా రూ.100కోట్లు పెట్టుబడులతో ఫైవ్‌స్టార్ హోటల్ కన్వెన్షన్ సెంటర్‌తో పాటు ఫుడ్‌కోర్టు, రెస్టారెంట్లు, హెల్త్‌క్లబ్,వెల్నెస్ సెంటర్,ప్యాషన్ స్టోర్స్, సూపర్‌మార్కెట్‌తో ఏర్పాటు చేశామన్నారు. వీలైనంత మేరకు అనేక అభివృద్ధి పనులకు తోడ్పడుతానని అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగ ఉత్పత్తులను ఎగుమతులు,దిగుమతులు ప్రారం భించనున్నట్లు తెలిపారు. అనంతరం అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్,పర్యాటక శాఖ డైరెక్టర్ గోపాల్,ఏపి ప్రవాస తెలుగు సొసైటీ సిఈఓ హేమలత రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకోర్టులో శిక్ష పడే సమయం వైసీపీకి అసన్నమైంది : మాండ్ర

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త :**



ప్రజాకోర్టులో శిక్ష పడే సమయం వైసీపీకి అసన్నమైందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాండ్ర మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందని, ఇక మిగిలింది 74 రోజులేనన్నారు. వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్నికల అనంతరం వైసీపీ జెండా కనుమరుగవడం ఖాయమన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్నా ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా వైసీపీ పూర్తి చేయలేకపోయిందన్నారు. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ ఇప్పటికే పూర్తి అయ్యేవన్నారు. ప్రజలపై పన్నులు మోపిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. వైసీపీ బాధితులే ఈ ఎన్నికల్లో టీడీపీకి స్టార్ క్యాంపెయినర్లుగా పని చేస్తారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వీరం ప్రసాదరెడ్డి, రఘురామిరెడ్డి, మహేశ్వరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఆసరా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గూడూరు,జనవరి 28 , ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలల్లో భాగంగా ఆదివారం గూడూరులో ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ ఆసరా పథకాన్ని ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కు గూడూరు మండల వైకాపా శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మండలం లోని కె.నాగలాపురం గ్రామం నుంచి గూడూరు వరకు వైకాపా శ్రేణులు ఎమ్మెల్యేకు ఎదురుగా వెళ్లి మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం గూడూరులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పరిష్కరించారని గుర్తు చేశారు. ప్రజల ఆర్థిక బాటలు వేసేందుకు ఎంతో శ్రమించిన జగనన్నకు వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలంతా వైకాపాకే బాసటగా నిలుస్తున్నారన్నారు. జగనన్నతోనే ప్రజా ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందనా న్నరు. జగనన్న పథకాలతోనే వచ్చే ఎని నకల్లో మరో సారి కోడుమూరులో వైకాపా జెండాను ఎగుర వేసి మరో మారు ముఖ్యమంత్రిగా జగన్న అధికారం చేపట్టబోతున్నారని ధీమావ్యక ం చేశారు. ఈ సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు జులపాల వెంకటేశ్వర్లు, అస్లాం, లక్ష్మన్న, ఖలీల్,మద్దిలేటి,నందకిశోర్,టీచర్ కిశోర్,మండల కోఆప్షన్ సభ్యుడు మదర్ సాహెబ్,మునగాల సర్పంచ్ రామాంజినేయులు,వైకాపా పట్టణ కన్వీనర్ ఆబేలు,కెడిసిసి డైరెక్టర్లు సత్యాలు, పత్తిరంగడు, సచివాలయ మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి,నాగలాపురం నరసింహారెడ్డి, కెడిసిసి అధ్యక్షుడు ఎల్లారెడ్డి, జులకల్ లక్ష్మీకాంతరెడ్డి,పెంచికలపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, మల్లాపురం సుల్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించడానికి నేడే అఖరిరోజు

**- ఆర్ఐఓ గురువయ్యశెట్టి**

**నంద్యాల విద్య, జనవరి 28, ప్రభాతవార్త:**



మార్చిలో జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు మొదటి, రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి నేడు 29-01-2024 అఖరుతేదిగా ఉన్నత విద్యామండలి అధికారులు అదేశాలు జారీచేసినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి ఆదివారం తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యామండలి బోర్డు సెక్రెటరీ సురబ్‌గౌడ్ ఇచ్చిన అదేశాల ప్రకారం ఫీజు చెల్లించాలన్నారు. తత్కాల్ ఫీజు కింద రూ.3 వేలు సోమవారం సాయంత్రం ఐదు గంటల లోపు అన్‌లైన్‌లో పరీక్షఫీజు చెల్లించాలని అదేశించినట్లు గురువయ్యశెట్టి తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇంకా ఏవరైనా ఫీజు చెల్లించని వారు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపి తత్కాల్‌ఫీజు కింద చెల్లించాలని ఆయన అదేశించారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని గురువయ్యశెట్టి పేర్కొన్నారు.

## నేడే ప్రధానమంత్రి విద్యార్థుల తల్లిదండ్రులతో లైవ్ టెలికాస్ట్

**నంద్యాల విద్య, జనవరి 28, ప్రభాతవార్త:**



నంద్యాల జిల్లాలోని హైస్కూల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లి దండ్రులనుద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లైవ్ టెలికాస్ట్ నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. జిల్లాలోని అందరు ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధి .కారులు డిసిఈబి సెక్రెటరీ, సెక్టోరియల్ అధికారులు నేడు ఉదయం 11 గంటలకు పరీక్షలపై చర్చా కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ విద్యార్థులను, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఉద్దేశించి వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబడతాయన్నారు. అన్ని దూర దర్శన్ చానల్స్, ప్రైవేట్‌చానల్స్, రేడియోద్వారా యూటూబ్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుగుతు దన్నారు. జిల్లాలోని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈప్రత్యేక ప్రసారాన్ని వీక్షింపచేయడానికి చొరవతీసుకోవాలని అధికారులను అదేశించారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో లైవ్ టెలికాస్ట్ ద్వారా పిల్లలకు చూడడానికి వీలుగా తమ పరిధిలో అందరు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అదేశించారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ లైవ్ టెలికాస్ట్ ప్రొగ్రామ్ ద్వారా మన జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఈకార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారని ఏమాత్రం తేడా రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన అదేశించారు.

## ఈ ఆన్‌లైన్ టికేట్ల జారీలో అపోహలు వద్దు: ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానం ఈ ఆన్‌లైన్ టికేట్ల జారీలో భక్తులకు ఎటువంటి అపోహలు వద్దు అని శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఆదివారంనాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేసారు.టికేట్ల జారీలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా వుండే విధంగానూ మరియు పూర్తి పారదర్శకంగా,జవాబుదారితనముతో ఆయా టికేట్లను జారీ చేసే విధంగానూ ఈ ఆన్‌లైన్ విధానాన్ని దేవస్థానం అనుసరిస్తుందని స్పష్టం చేసారు.ఆన్‌లైన్ ద్వారా పొందబడిన టికేట్లను స్కానింగు జరిగిన తరువాత సేవకర్తలను ఆయా సేవలకు అనుమతించడం జరుగుతుందని పేర్కన్నారు.టికేట్లను పొందే విషయములోకాని, టికేట్లను ప్రింటును తీసుకునేటప్పుడు కాని ఎవరికైన సందేహాలు తలెత్తితే వెంటనే దేవస్థానం దృష్టికి తీసుకురావలసిందిగా కోరడం జరుగుతుందని తెలిపారు.సాంకేతికంగా ఏమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు దేవస్థానం ఆదికారులు తగు చర్యలు చేపట్టి భక్తులకు సేవలను అందించడం జరుగుతుందని కూడా తెలిపారు.

# కష్టపడే వారికే పార్టీలో గుర్తింపు..!

**- ప్రజాసేవ చేసేందుకే వచ్చాను : ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి**



**ఆస్పరి,జనవరి 28,ప్రభాతవార్త**
వైసిపి పార్టీలో కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో గుర్తింపు,పదవులు వరిస్తాయని ఆలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్,చిప్పగిరి జడ్‌పిటిసి బూసినేని విరుపాక్షి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బనవనూరు, ములుగుందం,పలుకూరుబండ,కారుమంచి,వెంగలాయదొడ్డి గ్రామాల్లో విరుపాక్షి విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో పరిచయం చేసుకున్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికి దేవాలయాలు,దర్గాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీలో జగన్ సైనికుడిగా సామాన్య కార్యకర్తగా ఉన్న తమకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలూరు వైసిపి ఇంచార్ జ్‌గా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రతిఒక్కరిని కలుపుకుని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ఏరోజు కూడా పార్టీలో పదవులు ఆశించలేదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ముందుగా ఆలూరు నియోజకవర్గంలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు మొట్టమొదటి గిఫ్ట్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొరబాబు,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఆలూరు, చిప్పగిరి మండల కన్వినర్లు పెద్దయ్య, మారయ్య, కుందనగుర్తి నాగప్ప,బెల్డోన ఓబులేష్, వైకాపా కోకన్వినర్ పురుషోత్తమ్‌రెడ్డి, సొసైటీ సిఈఓ అశోక్,మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, నాయకులు దత్తాత్రేయ రెడ్డి,హాలిగేర వెంకటరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ,వైస్ ఎంపిపిలు ప్రకాష్ యాదవ్,రాజన్నగౌడ్, జెసిఎస్ కన్వినర్ బసవరాజు,సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, వెంకటేష్,కౌలుట్ల,మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది,మసాల ప్రకాష్, కరుణాకర్, భీమన్న,చిన్నాయప్ప, అసేన్, లక్ష్మన్న, జీవా, శివానంద తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు అంటే రెవెన్యూ అధికారుల దృష్టిలో 23 రోజులు

**- జేసి అదేశాలు బుట్టదాఖలు**

**నందికొట్కూరు,జనవరి 28,ప్రభాతవార్త:**



24 గంటల అంటే రెవెన్యూ అధికారుల దృష్టిలో కేవలం 23 రోజులేనని నిరూపిస్తు జేసి అదేశాలు బుట్టదాఖలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలలోకి వెళితే పట్టణ సమీపంలో వేసిన శ్రీలక్ష్మీ ప్యారడైజ్ వెంచర్‌లో ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టి దాదాపు 36 మంది ప్లాటు కొనుగోలు చేశారు. ఇల్లు కట్టుకుందాం అనే లోగా జాతీయ రహదారి 340సి నిర్మాణంలో 72 ప్లాట్లు పోయాయి. దీంతో మాకు దాదాపు 2.30కోటు రావలసి ఉందని ఇవేమి పట్టించుకోకుండా నేషనల్ హైవే అథారిటి వారు పనులు ప్రారంభించారని భాధితులు ఆరోపించారు. రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతున్న పట్టించుకోవడంలేదని మా భాధలు గురించి అధికారులు పట్టించుకోవడం లేదని భాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం చెల్లించాలని చివరికి పనులు అడ్డుకోవడంతో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకున్నా ఫలితం లేదన్నారు. ఈ నెల 6వ తేదీన నందికొట్కూరుకు వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహూల్‌కుమార్‌రెడ్డి జాతీయ రహదారి వద్ద ప్లాట్లను పరిశీలించి అనంతరం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద భాధితులు సమక్షంలో ఆర్డీఓ, తహసీల్దార్ రాజశేఖర్‌బాబులతో మాట్లాడుతు భాధితులు పనులు అడ్డుకోకూడదని వారి సమస్యలను తెలుసుకొని వారికి ఇవ్వవలసిన నష్ట పరిహారం మొత్తాన్ని 24 గంటల్లో చెల్లించాలని భాధితుల సమక్షంలో జేసి అధేశించారు. ఇందుకు ఎలాంటి అభ్యంతరాలు తెలుపకుండా అధికారులు నష్టపరిహారం సిద్ధంగా ఉందని చెక్కులు అందజేస్తామని జేసికి తెలిపారు. హామీ ఇచ్చి 23 రోజులు అయిన స్థానిక రెవెన్యూ అధికారులు భాధితుల గోడు పట్టించుకోక పోవడంతో 24 గంటలు అంటే రెవెన్యూ అధికారుల దృష్టిలో 23 రోజులా అని భాధితులు వాపోతున్నారు. త్వరలో ఎన్నికల షెడ్యూలు రానున్నందున మా పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని కావున ఇప్పటికైన రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే మాకు నష్టపరిహారం ఇవ్వాలని 36 మంది భాధితులు మల్లికార్జున, శ్రీనువాసులు తదితరులు కోరారు.



# మంత్రి బుగ్గనకు వినూత్న సత్కారం..

**: కలెక్టర్‌తో స్నూకర్ ఆడిన మంత్రి బుగ్గన**
**: డోన్ వీదుల్లో భారీ వాహనశ్రేణితో ర్యాలీ**
**: జనాలను ఆకట్టుకున్న బుగ్గన ప్రసంగం**



**డోన్, జనవరి 28, ప్రభాతవార్త**
ఆదివారం డోన్ పట్టణంలో జరిగిన బహిరంగసభలో మంత్రి బుగ్గన రాజారెడ్డిని వినూత్నరీతిలో సత్కరించారు. మళ్ళీ ఆర్థికశాఖామంత్రి వచ్చే వైకాపా ప్రభుత్వంలో రావాలంటూ అర్థం వచ్చేలా బడ్జిట్ బ్యాగ్‌ను ముఖ్యమంత్రికి అందజేస్తున్న బుగ్గన ఉన్న ఫోటోను నిలువెత్తు ల్యామినేటెడ్‌తో చేయించి వేదికపై బుగ్గనకు అందజేస్తూ సత్కరించారు. డోన్‌కు చెందిన సీనియర్ వైకాపా నాయకులు ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ కేశవయ్యగౌడ్, కౌన్సిలర్ లక్ష్మిదేవి, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయుడు సాయిరాంమోహన్, కమలాపురం శివరామిరెడ్డిలు కలిసి మంత్రి బుగ్గనకు చిత్రపటాన్ని అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌తో కలసి బుగ్గన కొద్దిసేపు స్నూకర్ ఆడారు. కొత్తక్లబ్ హైస్ ప్రారంభించి ఇరువురు ఆడిన ఆటను చూసేందుకు జనం ఎగబడ్డారు.

**పురవీదుల్లో బైక్స్ ర్యాలీ:**
వైకాపా యూత్ లీడర్ టిఇ దినేష్‌గౌడ్ ఆద్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల పరంపర సందర్భంగా పురవీదుల్లో బారీ వాహనశ్రేణితో బైక్స్ ర్యాలీ నిర్వహించారు. జడ్పీ గెస్ట్ హైస్ మొదలుకుని ప్రారంభించే ప్రతి కార్యక్రమం మీదుగా ముందుకు బైక్స్ ర్యాలీ చేస్తున్న దృశ్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. స్విమ్మింగ్‌పూల్‌వద్ద మంత్రి బుగ్గనకు ఆ కాలనీకి చెందిన మహిళలతో అపూర్వస్వాగతం లభించింది. మాజీ జడ్పీటిసి శైలజారెడ్డి ఆద్వర్యంలో కాలనీకి చెందిన మహిళలు, పార్క్‌లో వాకింగ్‌చేసే మహిళలతో కలసి బుగ్గనకు స్వాగతం పలికారు. స్విమ్మింగ్‌పూల్ రావడం ఎంతో ఆనందంగా వుందంటూ మంత్రిని వారు కొనియాడుతూ ఫోటోలు దిగారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

**కలెక్టర్‌తో బుగ్గన స్నూకర్:**
డోన్‌లో రూ.5కోట్లతో నిర్మించిన క్లబ్‌హైస్‌ను మంత్రి బుగ్గన, జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, కలెక్టర్ జిలానీ సామూన్‌లు ప్రారంభించారు.







## సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : గిత్తా జయసూర్య

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త :**



ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలనలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, అవి రెండు రాష్ట్రంలో మళ్లీ అడుగు పెట్టాలంటే ఒక్క టీడీపీతోనే సాధ్యమని టీడీపీ ఎస్సి సెల్ అర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య అన్నారు. నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా గిత్తా జయసూర్యను గెలిపించాలని మిడుతూరులో జరిగిన బిసి జయహో కార్యక్రమంలో ప్రకటించడంతో రెట్టించిన ఉత్సాహంతో జయసూర్య టీడీపీ అధిష్ఠానం తలపెట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా అదివారం మండలంలోని దామగట్ల గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామ సర్పంచ్‌లుగా ఎన్నికైనవారు ప్రజలకు ముఖం చూపే పరిస్థితి లేదన్నారు. వైసీపీ పాలనలో సర్పంచ్‌లు తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, తిప్పారెడ్డి, సీలన్న, చిన్న మదార్‌సాహెబ్, అదమ్, మునిస్వామి, నాగలక్ష్మయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రతలో ఎన్‌సీసీ పాత్ర ఎంతో కీలకం

**- కర్నూలు ఎన్‌సీసీ కమాండర్ అప్పారావు - ఘనంగా ముగిసిన ఎన్‌సీసీ పరీక్షలు**

**ఆదోనిలీగల్, జనవరి28, ప్రభాతవార్త;**



దేశ భద్రతలో ఎన్‌సీసీ విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైనదని ఏ1 మెడ్‌కాయ్ కర్నూలుకు చెందిన ఎన్‌సీసీ కమాండర్ అప్పారావు అన్నారు. ఆదివారం మున్సిపల్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ అధికారి ఉరుకుందప్ప ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు ఏ1 మెడ్‌కాయ్ అధికారి అప్పారావు హాజరయ్యారు. ముందుగా విద్యార్థుకు ప్రాక్టికల్ (డ్రిల్) పరీక్షలు, రాత పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశరక్షణ భద్రతలో ఎన్‌సీసీ కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. అంతేగాకుండా ఆదోనిలో కూడా ఉద్యోగాల్లో అందరికీ రెండు పరీక్షలు నిర్వహిస్తే కేవలం ఎన్‌సీసీ శిక్షణ పొందిన అభ్యర్థులకు ఒకేఒక పరీక్ష ఉంటుందన్నారు. క్రమశిక్షణకు మారుపేరే ఎన్‌సీసీ అన్నారు. పాఠశాల స్థాయిలో ఎన్‌సీసీ చేస్తే దేశమంతా ఎంతో గౌరవం ఉంటుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఎన్‌సీసీ శిక్షణ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎంహెచ్ హైస్కూల్ ఎన్‌సీసీ అదికారి అనిల్‌కుమార్, 90 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి28,ప్రభాతవార్త :**



శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఈనెల 31 నుండి బిఈడి కౌన్సిలింగ్

**- హైకోర్టు ఆదేశాలతో షెడ్యూల్ విడుదల**

**నంద్యాల విద్య , జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 411 బిఈడి కళాశాలలు ఉండగా వాటిలో ఉన్న 34 వేలకు పైగా ఉన్న సీట్లకు ఈనెల 31వ తేది నుంచి ఫిబ్రవరి 6వ తేది వరకు బిఈడి కౌన్సిలింగ్ నిర్వహణకు ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. ఉన్నత విద్యామండలి ఎడ్‌సెట్ ఎంట్రెన్స్ పరీక్షను గత ఏడాది మే నెలాఖరులో నిర్వహించగా గత ఏడాది జూలై 14వ తేదిన ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల చేశారు. దీంతో నెలలు తరబడి కౌన్సిలింగ్ నిర్వహించకపోవడంతో బిఈడి కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును అశ్రయించారు. కోర్టు అదేశాలతో తాజాగా కౌన్సింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది నుంచి బిఈడి కోర్సును 2 సంవత్సరాలుగా అమలుపరిచారు. 34 వేలకు పైగా సీట్లను భర్తీచేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

## 29న పిసిసి అధ్యక్షురాలు షర్మిల రాక

**నందికొట్కూరు,జనవరి 28,ప్రభాతవార్త:**



ఈ నెల 29న పిసిసి అధ్యక్షురాలు వై.యస్.షర్మిల నంద్యాల, కర్నూలు పర్యటనకు వస్తున్నట్లుగా నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ చెరుకు ఆశోక్‌రత్నం తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతు నంద్యాల చెక్‌పోష్టు నుండి ర్యాలీ అనంతరం తనిష్కా ఫంక్షన్ హాలులో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారని కావున అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

# రోడ్డు పాలైన.. అంగన్‌వాడీ పాల ప్యాకెట్లు

**గోనెగండ్ల జనవరి 28 ప్రభాతవార్త**
మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో ఆదివారం అంగన్‌వాడీ కేంద్రాలను చెందిన పాల ప్యాకెట్లు 8 బాక్స్‌లను శివార్లలో పారవేశారు. ఇందులో 4 బాక్స్‌లను సీల్ కూడా తియ్యకుండానే పారవేయడం జరిగింది. అయితే పాల ప్యాకెట్లను తయారు చేసిన తేది 10/12/2023 అని ముద్రించి ఉంది. తయారు చేసిన తేది నుంచి 90రోజుల పాటు పాల ప్యాకెట్లను వాడుకోవచ్చునని ప్యాకెట్లపై స్పష్టంగా ఉన్నప్పటికి ఎందుకు ఆరుబయట పారవేశారో అర్థం కావడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. అ ఒగన్‌వాడీ సిబ్బంది పాల ప్యాకెట్లపై ముద్రించిన తేదిని ఇతర విషయాలు స్పష్టంగా తెలుసుకో లేక పారవేశారా అన్న అనుమానం ప్రజలలో తలెత్తు తుంది. అయితే కొని పాల ప్యాకెట్లు ఉబ్బడం కారణంగా పారివేశారని



తెలుస్తుంది.అయితే తయారు చేసిన తేది నుంచి 90 రోజుల వరకు వాడుకొవచ్చు అని ఉన్నప్పటికి అంత లోపే ఎందుకు చెడిపోయాయి, అన్నది ప్రశ్నాగా మిగులుతుంది.నాశిరకమైన పాల ప్యాకెట్లను తయారు చేసి పంపితే ప్రభుత్వ అధికారులు పరీక్షించకుండా ఎందుకు అంగన్‌వాడీ కేంద్రా లకు పంపినట్లు ఆ పాలను తాగితే పిల్లల ఆరోగ్య పరస్థితి ఏమిటి అన్నది గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.